Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

గురువారం 20/08/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఏసీబీకి దొరికిన టౌన్ ప్లానింగ్ అధికారి



**టి మీడియా , ఆగస్టు 19 , హైదరాబాద్:**
భవన నిర్మాణానికి అనుమతి తీసుకునేందుకు వెళ్లిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటూ టౌన్ ప్లానింగ్ అధికారిణి ఏసీబీకి చిక్కారు. భవన నిర్మాణ అనుమతి ఫైల్‌ను క్లియర్ చేసి, బిల్డింగ్ పర్మిట్ ఆర్డర్‌తో పాటు వర్క్ కమెన్స్‌మెంట్ లెటర్ జారీ చేసేందుకు రూ.20 వేలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. చార్మినార్ జోన్ పరిధిలోని సంతోష్‌నగర్ సర్కిల్–25లో ఈ ఘటన చోటుచేసుకుంది.సీహెచ్ ప్రభావతి లంచం డిమాండ్ చేసినట్లు బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన సిటీ రేంజ్–1 ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో ట్రాప్ నిర్వహించారు. ఫిర్యాదుదారుడి నుంచి రూ.20 వేలు తీసుకుంటున్న సమయంలో ప్రభావతిని అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి నాంపల్లిలోని ఏసీబీ కేసుల అదనపు ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచారు. కోర్టు ఆదేశాలతో ఆమెను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

# వనపర్తి కాంగ్రెస్‌లో యుద్ధం



**⏭ చిన్నారెడ్డి వర్సెస్ మేఘారెడ్డి..**

**⏭ డబ్బుల ఆరోపణలతో వేడెక్కిన రాజకీయం**

**టి మీడియా , ఆగస్టు 19 , వనపర్తి:**
వనపర్తి కాంగ్రెస్‌లో ఇన్నాళ్లుగా అంతర్గతంగా కొనసాగుతున్న అసంతృప్తి ఇప్పుడు బహిరంగ వివాదంగా మారింది. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నేత జి. చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మధ్య మాటల యుద్ధం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడం, పార్టీ అధిష్టానానికి ఫిర్యాదులు చేయడం, క్రమశిక్షణ చర్యలు కోరడం వరకు వ్యవహారం వెళ్లింది.

**2023లో మొదలైన టికెట్ వ్యవహారం**
2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో వనపర్తి కాంగ్రెస్ అభ్యర్థిత్వం కీలకంగా మారింది. తొలుత సీనియర్ నేత జి. చిన్నారెడ్డికి టికెట్ కేటాయించినప్పటికీ, అనంతరం అభ్యర్థిత్వంలో మార్పు జరిగి తూడి మేఘారెడ్డిని కాంగ్రెస్ బరిలోకి దించింది.మేఘారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల్లో విజయం సాధించి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. మరోవైపు చిన్నారెడ్డి కాంగ్రెస్‌లోనే కొనసాగుతూ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. అప్పట్లో టికెట్ మార్పుపై చర్చ జరిగినప్పటికీ, ఇద్దరి మధ్య విభేదాలు బహిరంగంగా పెద్దగా కనిపించలేదు.

**మళ్లీ తెరపైకి వచ్చిన పాత అసంతృప్తి**
తాజాగా గోపాల్పేటలో కాంగ్రెస్ నాయకులతో చిన్నారెడ్డి మాట్లాడినట్లు ఉన్న వీడియోలు వెలుగులోకి రావడంతో 2023 నాటి టికెట్ వ్యవహారం మళ్లీ చర్చకు వచ్చింది.
ఆ వీడియోలో చిన్నారెడ్డి తనకు తొలుత టికెట్ కేటాయించి, చివరి నిమిషంలో మార్చారని ఆవేదన వ్యక్తం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. తనకు టికెట్ ఇచ్చి ఉంటే తానే ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రిగా ఉండేవాడినని, వనపర్తి అభివృద్ధికి మరింత కృషి చేసేవాడినని ఆయన వ్యాఖ్యానించినట్లు సమాచారం.

**డబ్బుల ఆరోపణలతో మరింత వేడి**
టికెట్ మార్పు వెనుక డబ్బుల వ్యవహారం ఉందంటూ చిన్నారెడ్డి చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతున్నాయి. అయితే ఈ ఆరోపణలను ఎమ్మెల్యే మేఘారెడ్డి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్‌లో సీనియర్ నేతగా చిన్నారెడ్డి గతంలో పలుమార్లు పార్టీ టికెట్‌పై పోటీ చేశారని గుర్తుచేసిన మేఘారెడ్డి.. టికెట్లు డబ్బులు ఇచ్చి తెచ్చుకున్నారా? అంటూ ప్రశ్నించినట్లు సమాచారం. ఇలా టికెట్ మార్పు వెనుక కారణాలపై ఇరువర్గాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి.

**క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు**
వివాదం ఇప్పుడు వ్యక్తిగత విమర్శలను దాటి పార్టీ క్రమశిక్షణ అంశంగా మారింది. చిన్నారెడ్డి బీఆర్‌ఎస్ నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ మేఘారెడ్డి ఆరోపించగా, ఈ ఆరోపణలను (మిగతా 2లో)

# అత్యంత పకడ్బందీగా నీట్ పరీక్షల వ్యవస్థ



**⏭ ప్రశ్నపత్రాల వాహనంలో జీపీఎస్**

**⏭ సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం**

**టి మీడియా , ఆగస్టు 19 , ఢిల్లీ బ్యూరో :**
వైద్య విద్యలో ప్రవేశాలకు నిర్వహించే నీట్? పరీక్షల నిర్వహణ, భద్రతపై సుప్రీంకోర్టు మరోసారి దృష్టి సారించింది. పరీక్షల విధానంలో సంస్కరణలు కాగితాలకే పరిమితం కాకుండా, వాటిని శాశ్వత వ్యవస్థగా అమలు చేయాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించింది. రాధాకృష్ణన్ కమిటీ, నందన్ నీలేకని కమిటీ చేసిన సిఫార్సులను అమలు చేసేందుకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై పూర్తి వివరాలు సమర్పించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్?టీఏ)ని ఆదేశించింది. మరోవైపు నీట్? పరీక్షల కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థ అత్యంత పకడ్బందీగా ఉందని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. అంతేకాకుండా నీట్? ప్రశ్నపత్రాలను తీసుకువెళ్లే వాహనంలో జీపీఎస్? ఉందని, ప్రతి చిన్న కదలిక కూడా నమోదవుతుందని పేర్కొంది. నీట్?–యూజీ పేపర్? లీక్? నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సంస్కరణలు కోరుతూ దాఖలైన పిటిషన్లపై బుధవారం జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఎఫ్?ఏఐఎంఏ) తరఫున న్యాయవాది తన్వీ దూబే దాఖలు చేసిన పిటిషన్ కూడా వీటిలో ఉంది. నీట్?లో సంస్కరణలను సంస్థాగతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం పేర్కొంది. రాధాకృష్ణన్ కమిటీ కూడా ఇదొక వ్యవస్థాగత సమస్య అని సరిగ్గానే గుర్తించిందని వ్యాఖ్యానించింది. పరీక్షల విధానం పత్రాలపై ఎంత పకడ్బందీగా ఉన్నా, ఒక పరీక్ష ముగిసిన తర్వాత మరో ఎగ్జామ్? సమయానికి పరిస్థితులు పూర్తిగా మారిపోతే ప్రయోజనం ఉండదని అభిప్రాయపడింది. సంస్కరణలు నిరంతర ప్రక్రియగా కొనసాగాలని స్పష్టం చేసింది.
'ప్రశ్నపత్రం నుంచి విద్యార్థి వరకు పటిష్ఠ భద్రత' కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. విచారణ ప్రారంభంలోనే సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా నీట్? ప్రశ్నపత్రం ముద్రణ నుంచి విద్యార్థుల చేతికి చేరే వరకు అనుసరిస్తున్న భద్రతా చర్యలను కోర్టుకు వివరించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న వ్యవస్థను ఛేదించడం చాలా కష్టమని, పటిష్ఠమైన భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నామని తెలిపారు. ప్రశ్నపత్రం తయారీలోనూ (మిగతా 3లో)

# 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదం

**⏭ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్**



**టి మీడియా , ఆగస్టు 19 , ఢిల్లీ బ్యూరో :**
దేశంలో రవాణా మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ, రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన నాలుగు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. వీటి మొత్తం అంచనా వ్యయం సుమారు రూ.9,450 కోట్లు. అదే సమయంలో బిహార్‌లోని ముజఫర్‌పూర్–సీతామఢి–సోన్బర్సా మార్గాన్ని నాలుగు లేన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేసేందుకు మరో రూ.3,590.73 కోట్ల ప్రాజెక్టుకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.కొత్తగా ఆమోదించిన నాలుగు రైల్వే ప్రాజెక్టులతో భారత రైల్వే నెట్‌వర్క్‌లో సుమారు 410 కిలోమీటర్ల మేర అదనపు లైన్లు అందుబాటులోకి రానున్నాయి. 2030–31 నాటికి ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బంగాల్? ఖరగ్‌పూర్ నుంచి ఒడిశాలోని భద్రక్ (రాణీతాల్) వరకు 173 కి.మీ. మేర నాలుగో లైన్ నిర్మించనున్నారు. భద్రక్–హరిదాస్‌పూర్ మధ్య 75 కి.మీ. మేర మరో నాలుగో లైన్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని గుమ్మిడిపూండి నుంచి తమిళనాడులోని గూడూరు వరకు 90 కి.మీ. మేర మూడో, నాలుగో లైన్లను నిర్మించనున్నారు. ఒడిశాలోని కటక్ నుంచి పరదీప్ (బడబంధ) వరకు 72 కి.మీ. మేర మూడో, నాలుగో లైన్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ నాలుగు ప్రాజెక్టులు బంగాల్, ఒడిశా, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని ఎనిమిది జిల్లాలను కవర్ చేయనున్నాయి. సుమారు 6,448 గ్రామాలకు రైలు కనెక్టివిటీ మెరుగుపడనుంది. దాదాపు 60 లక్షల మంది ప్రజలు ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రయోజనం పొందుతారని కేంద్రం తెలిపింది.

**సరుకు రవాణాకు భారీ ఊతం**
ఈ మార్గాలు బొగ్గు, ఇనుప ఖనిజం, సిమెంట్, ఇనుము–ఉక్కు, కంటైనర్లు, ఆటోమొబైల్స్, ఆహార ధాన్యాల వంటి సరుకుల రవాణాకు కీలకమైనవి. లైన్ల విస్తరణతో ఏటా 76 మిలియన్ టన్నుల అదనపు సరుకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని కేంద్రం అంచనా వేసింది. పర్యాటక రంగానికీ ఈ ప్రాజెక్టులు ఉపయోగపడనున్నాయి. కుల్డిహా వన్యప్రాణి అభయారణ్యం, భితర్‌కణిక జాతీయ ఉద్యానవనం, చంద్రభాగ, తలసరి–ఉదయ్‌పూర్, చాందీపూర్ బీచ్, పులికాట్ సరస్సు, నెలపట్టు పక్షుల అభయారణ్యం, లలిత్‌గిరి తదితర పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు కనెక్టివిటీ మెరుగుపడనుంది. రైల్వే పర్యావరణహిత, ఇంధన సామర్థ్యం కలిగిన రవాణా మార్గమని కేంద్రం తెలిపింది. ఈ ప్రాజెక్టుల వల్ల ఏటా సుమారు 13 కోట్ల లీటర్ల చమురు దిగుమతి తగ్గడంతో పాటు 65 కోట్ల కిలోల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు (మిగతా 4లో)

# బీజేపీ నేతలు మారరు

**⏭ ఎమ్మెల్యే రాజాసింగ్**

**టి మీడియా , ఆగస్టు 19 , హైదరాబాద్:**
బీజేపీ నేతలపై ఎమ్మెల్యే రాజా సింగ్ న ఆరోపణలు చేశారు. బీజేపీ జాతీయ కార్యవర్గంలో తెలంగాణ నుంచి ఒక్కరికి కూడా అవకాశం దక్కలేదని రాజాసింగ్ ఆరోపించారు. గతంలో పెద్ద నాయకులకు జాతీయ కార్యవర్గంలో మంచి పదవులు ఇచ్చారని, ఆ పదవుల్లో వారు మంచిగా పని చేశారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఒకరికి కూడా అవకాశం ఇవ్వలేదంటే తెలంగాణ బీజేపీ అగ్ర నాయకులు ఆలోచించాలని సూచించారు. తెలంగాణ బీజేపీలో ప్రతిసారి గ్రూప్ రాజకీయాలు చేసి, ఢిల్లీకి వెళ్లి ఫిర్యాదులు చేసుకోవడంపై మండిపడ్డారు. దేశం మొత్తంలో బీజేపీ అధికారంలోకి రావడానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సైన్యం తయారుచేశారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రతి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలంగా అయ్యి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సైన్యం తయారు చేశారని చెప్పారు. తెలంగాణ బీజేపీ పెద్దలు గ్రూప్ రాజకీయాలు పక్కన పెట్టి మనం అదరం ఒక్కటే, మన లక్ష్యం ఒక్కటే అనే విధంగా పనిచేయాలని కోరారు. పశ్చిమ బెంగాల్(ఔవర్ దీవఅస్త్రుశ్రీ) వంటి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందంటే దానికి కారణం అక్కడి నేతలు గ్రూప్ రాజకీయాలు పక్కన పెట్టి పనిచేశారని సూచించారు. బీజేపీ జాతీయ కార్యవర్గంలో చోటు దక్కకపోవడంపై తెలంగాణ నేతలు మారరు..అని అధిష్ఠానం ఆలోచన చేసినట్లు తెలుస్తోందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర బీజేపీ నేతలు ఒకటేనని నిరూపించుకోవాలని రాజాసింగ్ పిలుపునిచ్చారు.



# హోటల్‌లో అగ్ని ప్రమాదం

**⏭ 9 మంది దుర్మరణం**

**⏭ మృతుల్లో విదేశీయులు**



**టి మీడియా , ఆగస్టు 19 , ఢిల్లీ బ్యూరో :**
పశ్చిమ బంగాల్‌లో బుధవారం భారీగా అగ్ని ప్రమాదం జరిగింది. కోల్‌కతాలో ఒక హోటల్‌లో భారీగా మంటలు చెలరేగడంతో తొమ్మిది మంది మృతి చెందారని అధికారులు తెలిపారు. మరో ఆరుగురు గాయపడ్డారని పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. ఘటనా స్థలంలో దట్టమైన పొగ కమ్ముకోవడంతో పలువురు స్పృహ కోల్పోయారని, వారిని సమీప ఆసుపత్రికి తరలించారు.
పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, మీర్జా గాలిబ్ వీధిలో ఉన్న హోటల్‌లో బుధవారం అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో వైద్యం కోసం వచ్చిన బంగ్లాదేశ్ పౌరులు కూడా ఉన్నారు. అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణం తెలియాల్సి ఉంది. మంటలను ఆర్పడానికి ఐదు అగ్నిమాపక వాహనాలను రంగంలోకి దించారు. ఘటనా స్థలిలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పోలీసులు, విపత్తు నిర్వహణ శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

**రెండు రోజుల క్రితం కూడా ఇలాంటి ఘటనే**
ఇదిలా ఉండగా, బంగాల్?లోని బీర్భూమ్ జిల్లాలోని తారాపీఠ్ పుణ్యక్షేత్రంలో ఉన్న బిదేశిని హోటల్‌లో రెండు రోజుల (మిగతా 2లో)

# శభాష్ అనిపించుకున్న జిపిఓలు



● డిప్యూటీ తాసిల్దార్ సన్మానం

**టీ మీడియా, ఆగష్టు 19, ఆళ్లపల్లి :**
ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టిన సమగ్ర ఓటర్ జాబితా ప్రత్యేక ప్రచార కార్యక్రమం ఆళ్లపల్లి మండలంలో అత్యంత విజయవంతంగా ముగిసింది. జూన్ 25న ప్రారంభమై 30 రోజుల పాటు సాగిన ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఓటరు సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, వంద శాతానికి పైగా లక్ష్యాన్ని పూర్తి చేసిన గ్రామైక్య సంఘాల ప్రతినిధులు (ఉూాలు) మరియు సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల డిప్యూటీ తాసిల్దార్ బద్రి నాయక్ మాట్లాడుతూ.. ఎండ, వర్షాలను సైతం లెక్కచేయకుండా ప్రణాళికాబద్ధంగా ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను సేకరించిన జిపిఓల కృషి అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంలో మరియు అర్హులైన కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ ప్రక్రియలో సిబ్బంది అందించిన సేవలు ఎంతో కీలకమైనవని తెలిపారు.అనంతరం సీనియర్ అసిస్టెంట్ జబ్బ ఎర్రయ్య సమక్షంలో, విశేష సేవలు అందించిన జిపిఓలకు డిప్యూటీ తాసిల్దార్ శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. ప్రజా సేవలో ఇదే తరహా ఉత్సాహాన్ని మున్ముందు కూడా కొనసాగించాలని ఆకాంక్షించారుఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిపిఓలు చిరంజీవి, వెంకటరమణ, రాధాకుమారి, అలాగే క్షేత్రస్థాయిలో సహకరించిన అంగన్వాడీ టీచర్లు కోటమ్మ, అన్నపూర్ణ, సరిత, విజయ, చంద్రం తదితరులు తమకు లభించిన ఈ గౌరవం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# కారేపల్లిలో ఘనంగా 187వ ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం

● పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ

**టీ మీడియా,ఆగస్ట్19,కారేపల్లి(సింగరేణి):**
ఖమ్మం జిల్లా సింగరేణి మండల ఛాయాచిత్ర,చలనచిత్రకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం 187వ ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవాన్ని కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని ఛాయాచిత్రకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కారేపల్లి గ్రామంలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు.అనంతరం కారేపల్లిలోని గంగమ్మ తల్లి దేవాలయం సమీపంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.పద్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సంఘం పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఛాయాచిత్ర రంగానికి విశేష సేవలందించిన లూయిస్ డాగ్యుర్ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్ఞాపకాలను పదిలపరచడంతో పాటు సమాజంలో జరిగే సంఘటనలను భవిష్యత్ తరాలకు అందించడంలో ఛాయాచిత్రకారుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని పేర్కొన్నారు.ఛాయాచిత్రకారులకు ప్రపంచ



ఛాయాచిత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కారేపల్లి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) కార్యక్రమానికి హాజరై ఛాయాచిత్రకారులకు శుభాకాంక్షలు తెలిపారు.మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఛాయాచిత్రకారులు తమ నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.సింగరేణి మండల సంఘం అధ్యక్షుడు పిచ్చయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.ఛాయాచిత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమంలో భాగంగా కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి రెడ్డి, ఆదినారాయణ, ప్రేమ్‌కుమార్, అనిల్,భావసింగ్,పాపారావు, భగవాన్,అన్వర్, చంటి,వినోద్, వెంకటేశ్వర్లు, జ్యోతిబసు, కన్ని, వరప్రసాద్, రియాజ్‌తో పాటు మండలంలోని ఛాయాచిత్ర, చలనచిత్రకారులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలి




**టీ మీడియా,ఆగస్ట్19,సింగరేణి(కారేపల్లి):**
ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటీకరించే విధానాలకు స్వస్తి పలికి,ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను బలోపేతం చేయాలని పీవైఎల్ తెలంగాణ రాష్ట్ర నాయకుడు భూక్య శివానాయక్ డిమాండ్ చేశారు.బుధవారం కారేపల్లిలోని సాంఘిక సంక్షేమ ఎస్ఎం హాస్టల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం ఆ బాధ్యతను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.ఇలాంటి విధానాల వల్ల పేద,మధ్యతరగతి విద్యార్థులు సాంకేతిక విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు.ఆనంద్ మహీంద్రా చైర్మన్‌గా ఉన్న ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య విధానంలో కొనసాగుతున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్,ఐటీఐ,ఏటీసీలను విలీనం చేసే ప్రయత్నాలు జరిగితే పేద విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్య నిర్వహణలో స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌బీటీఈటీ) కీలకమైన సంస్థ అని,దాని పాత్రను కొనసాగిస్తూ మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తీసుకువస్తున్న శక్తి పాలసీ వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులు ఉన్నత సాంకేతిక విద్యను అభ్యసించే అవకాశాలు సన్నగిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ విద్యాసంస్థలను పరిరక్షించాలని,శక్తి పాలసీని ఉపసంహరించుకోవడంతో పాటు తెలంగాణలో అమలు చేస్తున్న జీవో నంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని భూక్య శివానాయక్ డిమాండ్ చేశారు.

# డ్రైనేజీని కమ్మేసిన పిచ్చి మొక్కలు





● దోమలకు ఆవాసం

● ప్రజలకు అనారోగ్యం

**టీ మీడియా,ఆగస్టు19 ,చింతూరు:**
మండల కేంద్రంలోని గుబెలిపేట సిసి రోడ్డు డ్రైనేజీ ని పూర్తిగా పిచ్చి మొక్కలు పెరిగిపోయి డ్రైనేజీ కనపడకుండా మారింది. ఏపుగా పెరిగిపోయి విష సర్పాలు తేళ్లు వంటివి నివాసయోగ్యంగా మారింది. మురుగునీరు పారకుండా పెరిగిన పిచ్చి మొక్కలు అడ్డుకోవడంతో డ్రైనేజీ లోని వ్యర్థాలు పైకి వచ్చి దుర్వాసన వెదజల్లుతుంది.ఇటీవల డెంగి జ్వరంతో ఒక వ్యక్తి మృతి చెందాడు. మన్యంలో మలేరియాకు మారుపేరుగా ఉన్న ఏజెన్సీలోని మురుగు కాలువలు నీటి నిలువలు దోమల వృద్ధి చందడంతో మనుషుల ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారింది. కనీసం ఫాగింగ్ కూడా చేపట్టడం లేదు. మరుగు డ్రైనేజీ లోని వ్యర్థాలు కూడా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టకుండా వదిలివేయడంతో అనారోగ్యానికి ఆలవళంగా మారింది.రాత్రి సమయంలో రోడ్డుపై నడవాలంటేనే డ్రైనేజీ పై మొలిచిన పిచ్చి మొక్కలు లో నుండి క్రిమి కీటకాలు వస్తాయేమోనని ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని గుబులపేట వాసులు భయాందోళన చెందుతున్నారు.పంచాయతీ అధికారులు వెంటనే పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని డ్రైనేజీ పై ఏర్పడిన పిచ్చి మొక్కలను తొలగించి డ్రైనేజీ మురుగునీరు దిగువకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# క్రమశిక్షణ గల అధికారిని కోల్పోవడం బాధాకరం

● ప్రభుత్వం ద్వారా నవీన్ కుటుంబానికి చేయూత

● వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**టీ మీడియా,ఆగస్ట్19,సింగరేణి(కారేపల్లి):**
క్రమశిక్షణ,పట్టుదలతో విధులు నిర్వహించే అటవీ అధికారిని కోల్పోవడం ఎంతో బాధాకరమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.అడవి జంతువుల వేట కోసం వేటగాళ్లు ఏర్పాటు చేసిన విద్యుత్ ఉచ్చు తగిలి విద్యుద్ఘాతంతో మృతి చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోత్ నవీన్ సంస్మరణ కార్యక్రమం బుధవారం కారేపల్లి మండలం వెంకిట్యాతండాలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌తో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు.నవీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం నవీన్ భార్య ప్రమీల,రెండేళ్ల కుమారుడితో పాటు తల్లిదండ్రులు మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లా నాయక్,సర్పంచ్ బానోత్ భూలిలను పరామర్శించి ఓదార్చారు.విధి నిర్వహణలో నవీన్ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నవీన్ కుటుంబానికి



ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ పరంగా అందాల్సిన పరిహారం,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,ఇంటి స్థలం వచ్చేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అటవీ శాఖ పరంగా కుటుంబానికి అందాల్సిన ప్రయోజనాలను సైతం త్వరితగతిన అందేలా సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడతానని తెలిపారు.నవీన్‌కు అటవీశాఖ ఉన్నతాధికారుల నివాళి
నవీన్ సంస్మరణ కార్యక్రమానికి అటవీశాఖ ఉన్నతాధికారులు హాజరై నివాళులర్పించారు.ఫారెస్ట్ సీసీఎఫ్ భీమా నాయక్,కొత్తగూడెం డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్,ఖమ్మం డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్‌తో పాటు ఎఫ్‌డీఓలు నవీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.విధి నిర్వహణలో నవీన్ చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కలం పట్టిన చేతి నుంచి ప్రజాసేవ వరకు



● ప్రజల గుండెల్లో నిలిచిన గిరిజన నాయకుడు వీరన్న

● ప్రజాక్షేత్రమే ఆయన జీవితం

**టీ మీడియా,ఆగస్ట్19,సింగరేణి(కారేపల్లి):**
సామాన్య కుటుంబంలో పుట్టి.. డిగ్రీ వరకు చదువుకొని.. ప్రజా సమస్యలపై కలం ఎక్కుపెట్టి జర్నలిస్టుగా ప్రస్థానం ప్రారంభించిన వీరన్న జీవన ప్రయాణం ప్రజాసేవ వైపు మలుపు తిరిగింది.ఒకప్పుడు ప్రజల సమస్యలను వార్తల రూపంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఆయన..నేడు అదే ప్రజల మధ్య నిలబడి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న నాయకుడిగా గుర్తింపు పొందారు.మండలంలోని మారుమూల గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్భయంగా కథనాలు రాస్తూ,వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం చొరవ చూపడం ద్వారా వీరన్నకు ప్రజలతో అనుబంధం ఏర్పడింది.ప్రజల సమస్యలను కేవలం వార్తలకే పరిమితం చేయకుండా వారి కోసం ప్రత్యక్షంగా పనిచేయాలనే ఆలోచనే ఆయనను రాజకీయాల వైపు నడిపించింది.తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ స్ఫూర్తితో ముందుండి పనిచేసిన వీరన్న, స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ప్రజా సమస్యలపై తన గళాన్ని కొనసాగించారు.మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్‌కు సన్నిహితంగా ఉంటూ ఆయన రాజకీయ ప్రస్థానంలో తనవంతు పాత్ర పోషించారు.అనంతరం పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో క్రియాశీలకంగా వ్యవహరించారు.పదవి కంటే ప్రజలే ముఖ్యం
పదవి ఉన్నా లేకపోయినా ప్రజల మధ్య ఉండటమే రాజకీయానికి అసలైన అర్థమని భావించే వీరన్న గత పదిహేనేళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువయ్యారు.ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం,మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ చేయడం,కష్టాల్లో ఉన్న వారికి తనవంతు చేయూతనివ్వడం వంటి కార్యక్రమాలతో



ప్రజలతో అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు.రాజకీయాల్లో గెలుపోటములు సహజమే అయినా ప్రజలతో ఏర్పడిన బంధమే శాశ్వతమని ఆయన భావిస్తారు.రాములు నాయక్‌కు పార్టీ అధిష్ఠానం టికెట్ ఇవ్వని సమయంలోనూ వీరన్న ప్రజాక్షేత్రాన్ని వీడలేదు.ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలనే ఎజెండాగా చేసుకొని అధికారులను ప్రశ్నిస్తూ,బాధితులకు భరోసానిస్తూ తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు.
నాడు కలంతో.. నేడు ప్రజల గొంతుగా
జర్నలిస్టుగా ఉన్నప్పుడు ప్రజా సమస్యలను కలంతో ప్రశ్నించిన వీరన్న.. ప్రజా జీవితంలోకి వచ్చిన తర్వాత అదే సమస్యలపై ప్రజలతో కలిసి పోరాటం చేస్తున్నారు.ఇదే ఆయన ప్రస్థానంలో ప్రత్యేకతగా నిలుస్తోంది.కేసులు,రాజకీయ ఒత్తిళ్లు తన ప్రజా ప్రయాణాన్ని అడ్డుకోలేవని,ప్రజల కోసం ప్రశ్నించే గొంతు ఎప్పటికీ ఆగదనే ధోరణితో ముందుకు సాగుతున్నారు.ప్రజల మధ్య తనకు లభిస్తున్న ఆదరణ,విశ్వాసమే తన బలమని ఆయన భావిస్తున్నారు.
మట్టిలో పుట్టిన మాణిక్యంలా
సామాన్య కుటుంబం నుంచి వచ్చిన ఓ యువకుడు కలాన్ని ఆయుధంగా చేసుకొని జర్నలిస్టుగా ఎదిగి.. తెలంగాణ ఉద్యమంలో భాగస్వామిగా నిలిచి.. అనంతరం రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రజల మనిషిగా గుర్తింపు కోసం సాగిస్తున్న ప్రయాణమిది.కలం పట్టిన చేతులు ప్రజల కోసం ఆగవు.. పదవి పోయినా ప్రజలతో బంధం పోదు..ఎన్నికల్లో ఓటమి ఎదురైనా ప్రజలపై నమ్మకం చెదరదు.. అందుకే వీరన్నకు ప్రజాక్షేత్రమే జీవితం.. ప్రజాసేవే లక్ష్యం.. ప్రజలే బలం అని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు.

# వనపర్తి కాంగ్రెస్‌లో యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)
చిన్నారెడ్డి వర్గం ఖండిస్తోంది.ఈ నేపథ్యంలో చిన్నారెడ్డిపై ఏఐసీసీ, టీపీసీసీ, పార్టీ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేస్తామని మేఘారెడ్డి ప్రకటించారు. వారం రోజుల్లో చర్యలు తీసుకోకపోతే గాంధీభవన్‌ను ముట్టడిస్తామని కూడా హెచ్చరించినట్లు సమాచారం. తాజాగా మేఘారెడ్డి తన ఫిర్యాదుతో కూడిన లేఖను కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవికి అందజేశారు. దీంతో వనపర్తి కాంగ్రెస్‌లో నెలకొన్న వివాదం ఇప్పుడు పార్టీ అధిష్టానం దృష్టికి అధికారికంగా చేరినట్లయింది.2023లో టికెట్ మార్పుతో మొదలైన అసంతృప్తి.. తాజాగా వీడియోల వ్యవహారంతో బహిరంగ వివాదంగా మారింది. టికెట్ వ్యవహారం నుంచి మొదలైన చర్చ ఇప్పుడు డబ్బుల ఆరోపణలు, పార్టీ క్రమశిక్షణ, ప్రత్యర్థి పార్టీతో సంబంధాల ఆరోపణల వరకు వెళ్లింది. ఇరువర్గాల మధ్య వివాదానికి కాంగ్రెస్ అధిష్టానం ఎలాంటి పరిష్కారం చూపుతుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# హోటల్‌లో అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)
క్రితం ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో తొమ్మిది మంది యాత్రికులు మరణించారు. అప్పటికే నిచ్చెనల సహాయంతో 22 మందిని రక్షించగా, మరో 11 మందిని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు బీర్భూమ్ పోలీస్ సూపరింటెండెంట్ విదిత్ రాజ్ భూండేశ్? మీడియాకు వివరాలు వెల్లడించారు."గాయపడిన వారు మేఘాలయలోని శిబ్ బారి బగనారా, సౌత్ గర్హిల్‌కు చెందినవారు.

# పోక్సో కేసులో నిందితుడికి రెండేళ్ల కఠిన కారాగార శిక్ష



**▶▶|ప్రశంసా పత్రం అందజేసిన జిల్లా ఎస్పీ**

**టి మీడియా , ఆగస్టు 19 ,గోవిందరావుపేట:**
ములుగు ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక పోక్సో కోర్టులో పోక్సో కేసుకు సంబంధించి తీర్పులో నిందితునికి శిక్ష పడింది. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 14/2023 కేసులో నిందితుడికి కోర్టు రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు 4,200 జరిమానా విధించింది. పోలీసుల వివరాల ప్రకారం వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఐపిసి సెక్షన్లు 354–డి, 448, 290, 506తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 11(ఆర్) రెడ్ విత్ 12 కింద కేసు నమోదైంది.ఈ కేసుకు సంబంధించి ములుగు ప్రత్యేక పోక్సో కోర్టు, ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్యచంద్ర కళ తీర్పు వెలువరించారు. కేసులో నిందితుడైన కొండాపూర్ గ్రామానికి చెందిన ల్యాదల్ల రాజనీకాంత్ కు కోర్టు నేరం రుజువైన నేపథ్యంలో శిక్ష విధించింది. కేసు విచారణ సందర్భంగా పోలీసుల తరపున సమర్థవంతంగా వాదనలు వినిపించారు. ఈ కేసుకు సంబంధించి మొదటి దశలో హెడ్ కానిస్టేబుల్ ఏ. బాలయ్య (ఎజ–393) ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, అనంతరం ఎస్ఐ ఎస్కే తాజుద్దీన్ దర్యాప్తు నిర్వహించారు.కోర్టు మానిటరింగ్ అధికారిగా డీఎస్పీ కిషోర్ వ్యవహరించారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా డి. రామ్‌సింగ్ కేసును వాదించారు. పోక్సో కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా దర్యాప్తు, కోర్టు పర్యవేక్షణ, ప్రాసిక్యూషన్ సమన్వయంతో పనిచేస్తున్న పోలీసు అధికారులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. కాగా విధి నిర్వహణలో పసరా ఎస్సై పనిచేయడంతో రామ్నాథ్ కేకన్ పసరా ఎస్సై ప్రశంస పత్రాన్ని అందజేస్తూ అభినందించారు. ప్రశంసా పత్రం అందుకున్న ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అందించిన ఈ గుర్తింపు తనకు మరింత ఉత్సాహాన్ని, బాధ్యతను పెంచిందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు, చట్టాన్ని కాపాడుతూ బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతతో ముందుకు సాగుతున్న ఎస్ఐ తాజుద్దీన్‌ను పోలీసు అధికారులు, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి మనన్ బట్, ములుగు అడిషనల్ ఎస్పీ సదానందం, ములుగు డిఎస్పి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య దీపికల పేరిట పాలీక్లినిక్‌లు

**▶▶|145 కేంద్రాల్లో అందుబాటులోకి వైద్య సేవలు**

**టి మీడియా , ఆగస్టు 19 , హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్ మహానగరంలోని కోర్ అర్బన్ రీజియన్(క్యూర్) పరిధిలో ఆరోగ్య దీపిక పేరుతో పాలీక్లినిక్‌ల ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. ఎంపిక చేసిన మొత్తం 145 కేంద్రాల్లో ఈ సేవలు అందుబాటులోకి వస్తాయి. గతంలో ఉన్నటువంటి కొన్ని బస్తీ దవాఖానాలను మరింత అభివృద్ధి చేసి పాలీక్లినిక్?లుగా అప్?గ్రేడ్? చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం సనత్‌నగర్‌లోని టిమ్స్ హాస్పిటల్? ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వీటికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే 40 ప్రాంతాల్లో పనులు పూర్తి చేసుకుని సేవలు అందించడానికి వీలుగా పాలీక్లినిక్?లు సిద్ధంగా ఉన్నాయి. మిగతా ప్రాంతాల్లో కూడా అతి త్వరలో అందుబాటులోకి రానున్నాయని వైద్య శాఖ అధికారులు చెబుతున్నారు.
పెద్ద ఆసుపత్రుల్లో రద్దీని నివారించడానికే ఇప్పటికే బస్తీ దవాఖానాలు, అర్బర్ హెల్త్ సెంటర్లు, శివార్లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(పీహెచ్?సీ) ఉన్నాయి. ప్రస్తుతం ఇక్కడ ప్రాథమిక సమస్యలకు మాత్రమే ట్రీట్?మెంట్ అందిస్తున్నారు. జలుబు, జ్వరం, దగ్గు, అధిక రక్తపోటు, మధుమేహం, వివిధ రక్త పరీక్షల కోసం సాంపిల్? సేకరణ చేస్తున్నారు. అయితే సూపర్ స్పెషాలిటీ సేవలు అందించే వైద్యుల కోసం ఉస్మానియా, గాంధీ, నిలోఫర్ లాంటి హాస్పిటల్?లకు పంపిస్తున్నారు. దీంతో ఆయా ఆసుపత్రుల్లో తీవ్రమైన రద్దీ నెలకొని ఉంటోంది.



ఈ పరిస్థితిని నివారించేందుకు ప్రభుత్వం పాలీక్లినిక్‌ల విధానాన్ని తీసుకొచ్చింది. జాతీయ ఆరోగ్య మిషన్‌తోపాటు రాష్ట్ర ప్రభుత్వం వీటికి అవసరమైన నిధులు సమకూరుస్తుంది.

**ఏమిటీ పాలీక్లినిక్‌ల ప్రత్యేకత**

పాలీక్లినిక్‌లు అంటే వివిధ డిపార్ట్?మెంట్?కు చెందిన వైద్యులు అంతా ఒకేచోట సేవలు అందిస్తారు. జనరల్ ఫిజిషియన్, గైనకాలజీ, ఆర్థోపెడిక్, డెర్మటాలజీ, ఈఎన్టీ తదితర స్పెషాలిటీ సేవలకు చెందిన వైద్యులు ఈ క్లినిక్‌ల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అందుబాటులో ఉండి వచ్చిన వారికి ప్రాథమిక చికిత్స చేస్తారు. నిత్యం ఇద్దరు ముగ్గురు వైద్య నిపుణుల చొప్పున సోమవారం నుంచి శనివారం వరకు సంబంధిత క్లినిక్‌ల్లో ఓపీ(అవుట్? పేషెంట్) సేవలను అందిస్తారు.

**వ్యాధి ముదరకుండా చూసుకోవచ్చు**

స్కానింగ్ లాంటి పరీక్షలు, సర్జరీలు అవసరమైన వారికి ఉస్మానియా, గాంధీ, నిమ్స్, టిమ్స్ ఆసుపత్రులకు వారే రిఫర్ చేస్తారు. పాలీక్లినిక్‌ల నుంచి రిఫరల్‌గా వచ్చే రోగులకు ఆయా ఆసుపత్రుల్లో ప్రాధాన్యం ఇచ్చి ఆరోగ్య సమస్యలకు చికిత్సను అందిస్తారు. ప్రజలకు తీవ్రమైన అనారోగ్య ఇబ్బందులు ఉంటే ఈ క్లినిక్‌ల ద్వారా ముందే గుర్తించడం వల్ల వ్యాధి ముదరకుండా ఇంటి సమీపంలోనే చూసుకోవచ్చు. నేటి కాలంలో చాలామంది మహిళలు రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్లు ముదిరిన తర్వాత డాక్టర్లను సంప్రదిస్తున్నారు. పాలీక్లినిక్స్‌లో ముందే స్క్రీనింగ్ చేయడం వల్ల వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తే దానిని నియంత్రణలోకి తేచ్చే అవకాశం ఉంటుంది.

# తప్పిన పెను ప్రమాదం



**టి మీడియా , ఆగస్టు 19 , నిర్మల్ :**
నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలం న్యూలోలం గ్రామ సమీపంలో బుధవారం కారు లారీ ఢీకొన్న ఘటనలో పెను ప్రమాదం తప్పింది. గుండంపెల్లి గ్రామం నుంచి నిర్మల్ వైపు వెళ్తున్న కారును బైంసా నుంచి నిర్మల్ వైపు వస్తున్న మరో కారు ఓవర్ టేక్ కు ప్రయత్నించింది. ఈ క్రమంలో ఎదురుగా నిర్మల్ నుంచి బైంసా వైపు వెళ్తున్న లారీని కారు ఢీకొట్టింది. దీంతో కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. అదృష్టవశాత్తూ కారులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాదానికి గురైన లారీ రోడ్డుకు ఎడమ వైపునకు వెళ్లిపోయింది. విషయం తెలుసుకున్న నర్సాపూర్ పోలీసులు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి సంబంధించిన వివరాలు సేకరించి కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

# ఎఫ్ సీఐ జీఎంను కలసిన రైస్ మిల్లర్స్ ప్రతినిధులు

**▶▶|గోదాముల్లో స్థలం కేటాయించాలని విజ్ఞప్తి**

**టి మీడియా , ఆగస్టు 19 , ములుగు:**
రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎఫ్ సి ఐ జిఎం అనూజ్ త్యాగిని బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ ఎఫ్ సి ఐ గోదాములలో కొత్త బియ్యం స్టోరేజ్ చేయటానికి స్థలాలు లేకపోవడంతో పాటు పాత బియ్యాన్ని తరలించేందుకు రాక్ మూమెంట్ సైతం చేయకపోవడం వల్ల మిలర్లు ఇబ్బంది పడాల్సి వస్తుందని అన్నారు. రైస్ మిల్లర్లు ఆర్థికంగా కూడా నష్టపోతున్నారని వివరించారు.ఈ నేపథ్యంలోనే ఉమ్మడి జిల్లా ప్రతినిధుల బృందం హైదరాబాద్ కి ఎఫ్ సి ఐ



జిఎం ను కలవడం జరిగిందని ఆయన తెలిపారు. మిల్లర్ల సమస్యల దృష్టిలో ఉంచుకొని వెంటనే ఎఫ్ సిఐ గోదాములల్లో స్థలాలు ఏర్పాటు అయ్యే విధంగా చూడటం తోపాటు రాక్ మూమెంట్ చేయాలని కోరినట్టు తెలిపారు. అందుకు జిఎం సానుకూలంగా స్పందిస్తూ సెప్టెంబర్ నెలలో రాక్ మూమెంట్ చేయటం తోపాటు గోదాముల్లో స్థలాల కోసం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్టు ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ తో పాటు కార్యదర్శి సహోదర రెడ్డి, వరంగల్ జిల్లా కార్యదర్శి బూరెల సత్యనారాయణ, కోశాధికారి ఇరుకు కోటేశ్వరరావు, మహబూబాబాద్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి, సీనియర్ రైస్ మిల్లర్ యుగంధర్, శ్రావణ్ పాల్గొన్నారు.

# నర్సంపేటలో టెన్షన్ టెన్షన్

**▶▶| విగ్రహం తొలగింపు నిరసిస్తూ బంద్**

**టి మీడియా , ఆగస్టు 19 , నర్సంపేట :**
వరంగల్ జిల్లా నర్సంపేటలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం తొలగింపును నిరసిస్తూ ఇచ్చిన బంద్ పిలుపు లో భాగంగా బుధవారం తెల్లవారుజాము నుండి ఆర్టీసీ బస్సులు డిపో నుండి బయటకు రాలేదు. పట్టణంలో పూర్తిగా బంద్ పాటిస్తున్నారు. భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఆటు పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామమైన నల్లబెల్లిలోనూ కొనసాగుతున్న బంద్. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శివయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన ఘటన నేపథ్యంలో అక్కడే కాంగ్రెస్ నేతలు బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. నర్సంపేట పట్టణంలో భారీగా మోహరించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు(. పట్టణంలోని ప్రధాన



రహదారిలో ఉన్న పెండెం కట్టయ్య విగ్రహం వద్ద ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఇప్పుడేం జరుగుతుందో అన్న టెన్షన్ నర్సంపేటలో నెలకొంది. తొలగించిన పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని ప్రతిష్టించే వరకు ఆందోళన కొనసాగిస్తామని టిఆర్ఎస్ నేతల ప్రకటన. పట్టణంలో పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్నారు.

# సిసి రోడ్ల పనులకు భూమి పూజ



**టీ మీడియా, ఆగస్టు 19, ఆత్మకూరు:**
ఆత్మకూరు పట్టడానికి 15 కోట్ల రూపాయల నిధులు విడుదలైనందుకు సీసీ రోడ్ల పెద్దమ్మతల్లి గుడి10 వార్డు లో పూజా కార్యక్రమం చేశారు. ఇందులో 10వ వార్డు కౌన్సిలర్ జుబేదాబేగం మున్సిపల్ చైర్మన్ జి నాగమణి రాజేష్మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎండి రహమతుల్లా వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు పట్టణ అధ్యక్షులు ఈర్లదిన్నె శ్రీనివాసులు ,మండల అధ్యక్షులు నాగేశ్వర్ కౌన్సిలర్లు,కోషన్లు, మహేష్ వెంకట నరసింహారావు కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యంత పకడ్బందీగా నీట్ పరీక్షల వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)
అనేక దశల్లో గోపత్య పాటిస్తున్నట్లు చెప్పారు. చాలా మంది నిపుణులతో క్వశ్చన్ బ్యాంక్‌ను సిద్ధం చేయిస్తున్నామని తెలిపారు. ఏ ప్రశ్న పరీక్షలో వస్తుందో వారికి కూడా తెలియదని వివరించారు. దీంతో ప్రశ్నపత్రం ముందుగానే లీక్ అయ్యే అవకాశాలను తగ్గించేలా వ్యవస్థను రూపొందించినట్లు కేంద్రం తరఫున కోర్టుకు వివరించారు. నీట్? ప్రశ్నపత్రాలను తరలించే వాహనానలకు జీపీఎస్ పరికరాలు అమర్చినట్లు తెలిపారు. వాహనం స్వల్పంగా కదిలినా ఆ వివరాలు రికార్డు అవుతాయని పేర్కొన్నారు.

**పేపర్ లీక్ నేపథ్యంలో కమిటీ**

నీట్? యూజీ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ ఏడుగురు సభ్యులతో రాధాకృష్ణన్ కమిటీని ఏర్పాటు చేసింది. పరీక్షల నిర్వహణలో సంస్కరణలు, డేటా భద్రతా ప్రోటోకాల్స్‌ను మెరుగుపరచడం, ఎన్?టీఏ నిర్మాణం, పనితీరులో మార్పులు వంటి అంశాలపై ఈ కమిటీ సిఫార్సులు చేసింది. ఇదే సమయంలో నీట్? పరీక్షల్లో మరింత విస్తృతమైన నిర్మాణాత్మక సంస్కరణల కోసం ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని నేతృత్వంలో కేంద్రం మరో ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది.
బుధవారం జరిగిన విచారణ చాలా కీలకమైనది అని న్యాయవాది తన్వీ దూబే తెలిపారు. పేపర్ ముద్రణ నుంచి రవాణా వరకు కేంద్రం తీసుకుంటున్న చర్యలు గురించి కోర్టుకు కేంద్రం స్పష్టం తెలిపిందని చెప్పారు. ఇక రాధాకృష్ణ కమిటీ సిఫారుసులు, ప్రస్తుతం ప్రభుత్వం చెబుతున్న ఈ చర్యలు చాలా వరకు పోలి ఉన్నాయని కోర్టు గమనించిందని తెలిపారు. అలాంటప్పుడు నందనే నీలేకని కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఈ ఏడాది జరిగినటువంటి ఘటనలు మళ్లీ జరగడాన్ని తాము అంగీకరించలేమని పేర్కొన్నారు.

# నేరాల నియంత్రణకు సాంకేతికత

**▶▶|ఖమ్మం రూరల్ ఏ సి పి తిరుపతి రెడ్డి**

**టి మీడియా , ఆగస్టు 19, ఖమ్మం రూరల్:**
ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు గ్రామంలో నేరాల నియంత్రణకు గాను రూ.1.50 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన 22 సీసీ కెమెరాలను ఖమ్మం రూరల్ ఏసీపీ బి. తిరుపతి రెడ్డి ప్రారంభించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారానే నేరాలను పూర్తిగా అదుపు చేయవచ్చని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పొన్నెకల్లు గ్రామంలోని వ్యూహాత్మక ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, రాకపోకలు సాగించే రహదారులను కవర్ చేస్తూ మొత్తం 22 సీసీ కెమెరాలను అమర్చారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏసీపీ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల నియంత్రణకు శాంతిభద్రతల పరిరక్షణకు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలి అని సీసీ కెమెరాలు పోలీసు వ్యవస్థకు "మూడో కన్ను" లాంటివి. ఇవి 24 గంటల పాటు నిరంతరం నిఘా ఉంచుతూ రక్షణ కల్పిస్తూ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు జరిగినా నిందితులను అతి తక్కువ సమయంలో పట్టుకోవడానికి ఈ ఫుటేజీలు ఎంతగానో దోహదపడతాయి అని ప్రతి గ్రామంలోనూ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని,



భద్రత విషయంలో పోలీసులకు సహకరించాలని ఏసీపీ కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు మరియు పొన్నెకల్లు గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు



## ⏭ ఎప్పుడు వెళ్లినా పుష్కలంగా మందు

**టి మీడియా , ఆగస్టు 19 , హైదరాబాద్ బ్యూరో :** రాత్రి పగలనే తేడా లేకుండా, మహానగరంలో మద్యం ఫుల్?గా లభిస్తోంది. అర్ధరాత్రి ఒకటైనా తెల్లవారుజామున ఏడు గంటలైనా వెళ్లి తలుపు తడితే చాలు నచ్చిన బ్రాండు చేతికి అందుతుంది. ఇక తెలిసిన వారికి ఒక్క మిస్ట్?కాలు చాలు కోరిన మందు వారి ముందు ఉంటుంది. ఫలితంగా బస్తీలు, కాలనీల్లో ప్రశాంత వాతావరణం కరువవుతోంది. మద్యం తాగుతున్న పోకిరీలు, ఆకతాయిలు రహదారి, కాలనీల్లో హంగామా చేస్తున్నారు. ఇదేంటని అడిగితే దాడికి దిగుతున్నారు.

బోడుప్పల్‌లో ఇదే తరహాలో గృహప్రవేశం సందర్భంగా ఇటీవల బోడుప్పల్‌లో ఓ కుటుంబంపై మూకుమ్మడి దాడి జరిగింది. ఆ దాడికి కారణం వేరైనా నిందితుల్లో ఒకరు బెల్టు షాప్?లో మద్యం తాగి గొడవకు ఆజ్యం పోశాడు. ఈ ఘటనే కాదు నగరంలో అర్ధరాత్రుళ్లు జరిగే గొడవలు అలాగే తెల్లవారు జామున జరుగుతున్న డ్రంకెన్?డ్రైవ్? రోడ్డు ప్రమాదాలతో రాత్రి వేళల్లో లిక్కర్? అమ్మకాలు భారీగా జరుగుతున్నాయని తెలుస్తోంది. జరుగుతున్న అనర్థాలకు మందు అమ్మకాలు పరోక్షంగా కారణం అవుతున్నాయని వెల్లడవుతోంది.

### నకిలీ మద్యానికి అడ్డాలు

పోలీసులు అడపాదడపా కేసులు మినహా సంబంధం లేనట్లుగా ఉండటంతో మద్యం షాపులు అనధికారికంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. కొన్ని బెల్టు దుకాణాల్లో నకిలీ మద్యం అమ్ముతున్నట్టు తెలుస్తోంది. లూజ్?సేల్స్? చేస్తున్నట్లు చెబుతున్నా దాని వెనుక కల్తీ మద్యం ఉంటోందని ఆరోపణలు వస్తున్నాయి. ఇలాంటి మద్యం తాగడం ఆరోగ్యానికి ప్రమాదం. అయితే మద్యం అక్రమ విక్రయాలను నియంత్రించాల్సిన ఆబ్కారీ శాఖ కఠినంగా వ్యవహరించకపోవటంతో ఇలాంటివి జరుగుతున్నాయని ఆరోపణలున్నాయి.

ఉదయం రాత్రి అనే తేడా లేకుండా రాజధానిలో జిల్లాల పరిధిలో మొత్తం 6 ఆబ్కారీ శాఖలు ఉన్నాయి. అయితే జిల్లాల పరిధిలో 615 మద్యం దుకాణాలు ఉండగా వాటికి రెండు, మూడింతల సంఖ్యలో గొలుసుకట్టు దుకాణాలు వెలుస్తున్నాయి. ఇక కొన్ని బస్తీలు, కాలనీల్లోని ఇళ్లలో అయితే అన్ని సమయాల్లో మద్యం దొరుకుతుంది. ఈ విషయం స్థానికులకు తెలుసు. మద్యం దుకాణాలు బంద్? ఉన్నప్పుడు ఎక్కువ సంఖ్యలో ఇక్కడి ఇళ్లల్లో కొనుగోలు చేయడం సర్వసాధారణంగా మారింది. అయినా పోలీసులు, ఆబ్కారీ అధికారులు వీటిని నియంత్రించ లేకపోవడం విస్మయం కలిగిస్తోంది. ఆమ్యామ్యాలకు అలవాటుపడుతున్న అధికారులు ఈ నేపథ్యంలో పెట్రోలింగ్? చేసే సిబ్బంది సైతం ఆమ్యామ్యాలకు అలవాటుపడి చూసీచూడనట్లు వదిలేస్తున్నారని ఫిర్యాదులున్నాయి. ఉదాహరణకు హయత్‌నగర్ సమీపంలో బంజారాకాలనీ అర్ధరాత్రి మద్యం విక్రయాలకు పెట్టింది పేరు. ఇక్కడ దుకాణాలు ఉదయం 10 నుంచి రాత్రి 11 గంటల వరకే తెరుస్తాయి. ఇక మిగిలిన సమయాల్లో విక్రయం మా వంతు అన్నట్లుగా దందా సాగుతోంది. బెల్టు షాపులతో తమకు ఎంతో కొంత ఆదాయం వస్తోందని భావించే మద్యం దుకాణాల యజమానులు వీటిని ప్రోత్సహిస్తున్నారు. ఈ క్రమంలో 2025 సంవత్సరంలో మద్యం అక్రమ విక్రయాలు మొత్తం 172 కేసులు నమోదు కాగా 173 అరెస్టులు చేశారు. మొత్తం 1062 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇక 2026లో మొత్తం 228 కేసులు నమోదు కాగా 240 అరెస్టులు చేశారు. 1756 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్ల స్థలం



## ⏭ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
## ⏭ పల్లెగూడెం సమగ్ర అభివృద్ధికి రూ.61.76 కోట్లు

**టి మీడియా , ఆగస్టు 19 , ఖమ్మం రూరల్:** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్ల స్థలాలు ఇవ్వనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం లో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పల్లెగూడెంలోని ప్రభుత్వ, అసైన్డ్ భూములను గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలో ఉంటే, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, ఆక్రమణలను గుర్తించిన వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి అర్హుడికీ సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకోసమే భూములను సమీకరించి ఇళ్ల స్థలాలు అందిస్తామని తెలిపారు.పల్లెగూడెం సమగ్ర వికాసానికి రూ. 61.76 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి అన్నారు. గ్రామంలో ఇప్పటికే రూ.50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిందని, గొల్లగూడెం నుంచి పల్లెగూడెం వరకు ఎన్ఎస్పీ కాల్వ గట్టుపై రూ. 5.80 కోట్లతో మోడల్ సీసీ రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా, పల్లెగూడెం నుంచి మంగళగూడెం వరకు రూ.55 కోట్లతో చేపట్టే బీటీ రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు చెప్పారు.రూ.20 లక్షల వ్యయంతో పంచాయతీ కార్యాలయ భవనాన్ని కేవలం రెండు నెలల వ్యవధిలోనే నాణ్యతతో పూర్తి చేయడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులను మంత్రి అభినందించారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు రూ.12 లక్షలతో నూతన అంగన్‌వాడీ భవనాన్ని కూడా తక్షణమే మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.అర్హులైన వయోవృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు పింఛన్ల కోసం ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని మంత్రి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో 110 గ్రామ పంచాయతీ నూతన భవనాలు మంజూరై అన్ని గ్రౌండింగ్ అయి, వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అంగన్వాడీలకు నూతన భనవాల నిర్మాణం తుది దశలో ఉందన్నారు. వివో భవనాల నిర్మాణానికి 20 చోట్ల స్థల సమస్య ఉన్నట్లు, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధ్యతగా వ్యవహరిస్తూ అభివృద్ధి పనుల పూర్తికి చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఇఇ మహేష్ బాబు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, కమీషనర్ శ్రీనివాస రెడ్డి, పల్లెగూడెం సర్పంచ్ చుండూరి సుజన కృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు రద్దయినా నో టెన్షన్

## ⏭ రాజధానిలోని మూడు జిల్లాల్లో ఇదే పరిస్థితి

**టి మీడియా , ఆగస్టు 19 , హైదరాబాద్ బ్యూరో :** క్యూర్ (హైదరాబాద్) పరిధిలోని మూడు జిల్లాల్లో దాదాపు సగం ఓట్లు రద్దయినా, నగరవాసుల్లో ఎలాంటి ఆందోళన కనిపించడం లేదు. కిందిస్థాయిలోని నేతలూ ఈ విషయాన్ని చాలా తేలిగ్గా తీసుకుంటున్నారు. సమీప భవిష్యత్తులో హైదరాబాద్?లో ఎన్నికలు లేకపోవడమే అందుకు కారణం. సర్వేలో రద్దయిన ఓట్లను మళ్లీ నమోదు చేయించవచ్చనేదే వారి ప్రధాన ధీమా. మరోవైపు ముసాయిదా జాబితాలోని 71 లక్షల ఓటర్లలో 38 లక్షల మంది మ్యాపింగ్ కాని, వివరాలు సరిగాలేని ఓటర్లకు నోటీసులు ఇవ్వడంపై అధికారులు ముమ్మర కసరత్తు చేస్తున్నారు. సోమవారమే ప్రక్రియ మొదలవ్వాల్సి ఉండగా, నోటీసు ముద్రణలో జాప్యం జరిగిందని, బుధవారం నుంచి నోటీసులు పంపిణీ చేస్తామని అధికారులు వెల్లడించారు.

### 50 శాతం చేరువకు

సనత్‌నగర్, జూబ్లీహిల్స్, ఎల్బీనగర్, తదితర నియోజకవర్గాల్లో ఇప్పటికే 45 శాతం ఓట్లు గల్లంతవగా, నోటీసులకు సరైన సమాధానాలు అందకపోతే మరో 5 శాతం ఓట్లు రద్దవుతాయని అంచనా వేస్తున్నారు. మొత్తంగా అక్టోబరు 19న తుది ఓటరు జాబితా విడుదలయ్యే నాటికి రద్దయిన ఓట్ల శాతం 37.3 శాతం నుంచి 50 శాతానికి చేరుకుంటుందని అధికారులు చెబుతున్నారు.

### గ్రేటర్ ఎన్నికలే లక్ష్యంగా

అక్టోబరు 19న తుది ఓటరు జాబితా విడుదలవనుంది. ఆ మరుసటి రోజు నుంచే కొత్తగా ఓటరు నమోదు (ఫారం–6), ఓటు రద్దు (ఫారం–7), ఓటరు కార్డులో సవరణ (ఫారం–8) అప్లికేషన్ల పరిశీలన మొదలవుతుందని, దరఖాస్తు చేసుకోవాలని మంగళవారం హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి నగరవాసులను విజ్ఞప్తి చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ క్రమంలోనే వివిధ రాజకీయ పార్టీలు కాలనీల్లో ఓటరు నమోదు ప్రక్రియను చేపట్టేందుకు సిద్ధమయ్యాయి. నవంబరులో జీహెచ్ఎంసీకి ఎన్నికలు జరిగే అవకాశం ఉందని ఆయా పార్టీల నేతలు అంచనా వేస్తున్నారు. ఇప్పటి నుంచే కొత్త ఓటర్ల నమోదు చేయించాలని దాదాపు అన్ని పార్టీలు ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నాయి.



### కొత్తగా ఓటరు నమోదుకూ సర్–2002 వివరాలు !

కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలనుకున్నా, బీఎల్‌వోలు అందించిన ఎన్యూమరేషన్ పత్రం తిరిగి ఇవ్వకున్నా, పొరపాటున ఏఎస్‌డీడీ (అనామలీస్) జాబితాలో పేరు వచ్చినా, ఫారం–6 ద్వారా ఓటరుగా దరఖాస్తు చేసుకోవడానికి ఎన్నికల అధికారులు అవకాశం ఇచ్చారు. ఇందుకోసం వ్యక్తిగత వివరాలతో పాటు పుట్టిన తేదీ, ఇంటి చిరునామాను ధ్రువీకరించే అధికారిక పత్రాలు అందించాలి. అంతేకాకుండా సర్–2002 జాబితాలో పేరు ఉంటే ఆ వివరాలు తప్పకుండా నమోదు చేయాలి. లేకపోతే తండ్రి, తల్లి, తాత, నాయనమ్మల్లో ఎవరిదో ఒకరిది ఎస్?ఐఆర్–2002 వివరాలను నమోదు చేయాలి.

అంటే కొత్తగా ఓటరు నమోదు చేసుకోవాలన్నా, గత సర్ వివరాలను తప్పక డిక్లరేషన్ పత్రంలో నమోదు చేయాల్సి ఉంటుంది. రాజకీయ పార్టీలు ఈ విధానాన్ని తీవ్రంగా తప్పు పడుతున్నాయి. చాలా మంది ఓటర్లు ఆ వివరాలు లేకపోవడంతోనే ఎన్యూమరేషన్ పత్రాలు తీసుకున్నా వివరాలు నింపి ఇవ్వలేదని, తర్వాత కొత్తగా ఓటు నమోదు చేసుకోవచ్చని భావించారు. మరి ఇప్పుడు ఆ వివరాలను వారు ఎలా సమర్పిస్తారని రాజకీయ నాయకులు ప్రశ్నిస్తున్నారు. పూర్తి స్థాయిలో విచారణ చేసిన తర్వాతే ఓటు హక్కు కల్పించే పరిస్థితుల్లో సర్–2002 వివరాలు ఇవ్వాలన్న నిబంధనను వెనక్కి తీసుకోవాలని పార్టీలు కోరుతున్నాయి.

# గ్రామీణ ప్రాంతాలకు ఆధునాతన రోడ్డు సౌకర్యాలు

## ⏭ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**టి మీడియా , ఆగస్టు 19 , పెద్దపల్లి:** రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, గ్రామీణ ప్రాంతాలకు ఆధునాతన రోడ్డు సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర రోడ్లు--భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం సుల్తానాబాద్ పట్టణంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావుతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా రూ.47 కోట్లతో సుల్తానాబాద్ నుంచి పెద్దాపూర్ వరకు రహదారి నిర్మాణ పనులను ప్రారంభించారు. కోమటిరెడ్డి మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర అభివృద్ధికి రహదారులు ఎంతో కీలకమని, రాష్ట్రవ్యాప్తంగా రూ.36 వేల కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను తీరుస్తూనే రెండున్నరేళ్లలో రాష్ట్రంలోని రహదారులను మెరుగుపరుస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీకి మరో రెండుసార్లు అవకాశం కల్పిస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ప్రజలను కోరారు. పెద్దపల్లి పట్టణానికి రూ.150 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు.



### రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతాం: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

రాష్ట్రంలో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తూ తెలంగాణను దేశానికే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు(వీఱఅఱర్‌వతీ ఱబసఙఱశ్రీశ్రీఖ రాతీఱసష్ట్రుతీ ధ్ఖఎబ) అన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో పెద్దపల్లికి బైపాస్ రోడ్డు నిర్మించలేదని విమర్శించారు. సుల్తానాబాద్‌కు కూడా అతి త్వరలో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా రహదారుల అభివృద్ధికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. తెలంగాణలోని రహదారులను అత్యుత్తమంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, వచ్చే రెండున్నరేళ్లలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని స్పష్టం చేశారు.

### ఏడాదిలోగా పెద్దపల్లి బైపాస్ పూర్తి చేస్తాం

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుమాట్లాడుతూ మంత్రుల సహకారంతో పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని ఏడాదిలోగా పూర్తి చేయించేందుకు కృషి చేస్తానన్నారు. రానున్న రెండేళ్లలో 60 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదామును నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మున్సిపల్ చైర్మన్లు బిరుదు రాధాకృష్ణ, నూగిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, సింగిల్‌విండో చైర్మన్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈడీ విచారణకు నిధి అగర్వాల్

**టి మీడియా , ఆగస్టు 19 ,హైదరాబాద్:** బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌కు సంబంధించిన కేసులో జరుగుతున్న విచారణలో భాగంగా ప్రముఖ సినీ నటి నిధి అగర్వాల్(చీఱసష్ట్రఱ చాస్త్రవతీఖుశ్రీ) బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ముందు విచారణకు హాజరయ్యారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న దృశ్యాలలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయానికి నిధి అగర్వాల్ చేరుకోవడం కనిపించింది. అక్కడ ఆమెను పోలీసు భద్రత మధ్య లోపలికి తీసుకెళ్లారు.ఈ వ్యవహారానికి సంబంధించి ఆమె గతంలోనే హైదరాబాద్‌లోని సీఐడీ ముందు హాజరైన కొన్ని నెలల తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. తన లావాదేవీలకు సంబంధించిన ఈడీ కార్యాలయానికి నిధి అగర్వాల్ బ్యాంక్ స్టేట్‌మెంట్‌ను తీసుకెళ్లినట్లు సమాచారం. బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్( చేసినట్లు, ప్రమోషన్ ద్వారా హవాలా రూపంలో



డబ్బులు తీసుకున్నట్లు ఆమెపై ఆరోపణలున్నాయి. తీసుకున్న డబ్బును లెక్కల్లో చూపించలేదని ఈడీ అధికారులు నిధి అగర్వాల్ పై అభియోగాలు మోపారు. 14 బెట్టింగ్ యాప్స్‌కు సెలబ్రిటీల ప్రమోషన్లపై ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది.విచారణ నిమిత్తం ఆమెకు అంతకుముందే ఈడీ అధికారులు నోటీసు జారీ చేశారు. అక్రమ బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించిన దర్యాప్తు కొనసాగుతుండగా, ఇప్పటివరకు 21 మంది ప్రముఖులపై అధికారులు కేసులు నమోదు చేశారు. సోషల్ మీడియా వేదికల ద్వారా అక్రమ బెట్టింగ్, జూదం (యాప్‌లను ప్రోత్సహించారన్న ఆరోపణలతో, రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి వంటి ప్రముఖులతో సహా పలువురు సెలబ్రిటీలు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై తెలంగాణ పోలీసులు గత ఏడాది ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో, 32 ఏళ్ల వ్యాపారవేత్త పి.ఎం. ఫణీంద్ర శర్మ దాఖలు చేసిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

# 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

తగ్గుతాయని అంచనా వేసింది. ఇది సుమారు 2.60 కోట్ల చెట్లను నాటినంత ప్రయోజనంతో సమానమని పేర్కొంది.

ఇక బిహార్‌లో ముజఫర్‌పూర్–సీతామఢి–సోన్బర్సా మధ్య 82.578 కి.మీ. పొడవైన ఎన్‌హెచ్–22ను నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హెచ్?ఏఎం)లో చేపట్టే ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.3,590.73 కోట్లు. ఈ రహదారి భారత్–నేపాల్ సరిహద్దులోని సోన్బర్సాను ముజఫర్‌పూర్‌లోని ఎన్‌హెచ్–27తో అనుసంధానించనుంది. దీంతో ముజఫర్‌పూర్, బరౌనీ వంటి ఆర్థిక కేంద్రాలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు గంగానది పరివాహక ప్రాంతంలోని సరుకు రవాణా కేంద్రాలకు అనుసంధానం బలోపేతం కానుంది.

# నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే



**టీ మీడియా ,ఆగస్టు 19, దేవరకద్ర:** మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మండలం లోని కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుంచి నేడు కుడి, ఎడమ కాలువల ద్వారా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ దిగువకు సాగునీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కోయిల్ సాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 0.9 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, ఇందులో తాగునీటి అవసరాల కోసం 0.6 టీఎంసీల నీటిని కేటాయించామని తెలిపారు.ప్రస్తుతం ఆయకట్టు పరిధిలోని చెరువులను నింపడంతో పాటు బోర్లు రీచార్జ్ అయ్యేలా ఈ రోజు మొదటి విడతగా కాలువల ద్వారా నీటిని విడుదల చేశామని ఎమ్మెల్యే గారు తెలిపారు. సాధారణంగా కాలువలకు నీటిని విడుదల చేయాలంటే రిజర్వాయర్‌లో కనీసం 1.5 టీఎంసీల నీరు ఉండాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఉన్న నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని బోర్ల రీఛార్జ్, చెరువుల నింపుదలకు నీటిని విడుదల చేశామని తెలియజేశారు. నీళ్లు వస్తున్నాయనే ఉద్దేశంతో రైతులు కొత్తగా తుకాలు వేయవద్దని విజ్ఞప్తి చేశారు, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఆరుతడి పంటల వైపే రైతులు మొగ్గు చూపాలని ఎమ్మెల్యే జీఎంఆర్ రైతులకు సూచించారు.అదేవిధంగా ప్రస్తుతం ఉంద్యాల పంప్‌హౌస్ నుంచి రెండు మోటార్ల ద్వారా కోయిల్ సాగర్‌కు నీటిని తరలిస్తున్నట్లు తెలిపారు. వారం రోజుల తర్వాత రిజర్వాయర్‌లో నీటి మట్టం ఎంతమేర పెరిగిందో పరిశీలించి, అందుబాటులో ఉన్న నీటి ఆధారంగా సాధ్యమైనంత మేర రైతులకు సాగునీరు అందించే ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, మరియు వివిధ గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.తదనంతరం చిన్న చింతకుంట మండలం లాల్ కోట గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా ఫోటో గ్రఫీ డే



**టీ మీడియా ,ఆగస్టు 19 ,కూసుమంచి:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం కూసుమంచి రాజీవ్ చౌక్ సెంటర్లో బుధవారం వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూసుమంచి ఎస్సై నాగరాజు, కెమెరా సృష్టికర్త జోసెఫ్ ఢాగూ?రే చిత్రపటానికి పుష్పాలు చల్లి, పూలమాల వేసి నివాళులర్పించా. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్, కూసుమంచి మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మహమ్మద్ హఫీజుద్దీన్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ వృత్తి ఉపాధి కల్పిస్తున్నప్పటికీ, ప్రస్తుతం క్లిష్టతరమైందని పేర్కొన్నారు. డిజిటల్ విధానం రావడంతో, ప్రజల్లో ఫోటోగ్రఫీ వినియోగం సగ భాగం కి పైగా తగ్గిందని, దాంతో ఫోటోగ్రఫీ వృత్తి నమ్ముకున్న వారి కుటుంబ పోషణ భారమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఫోటోగ్రఫీదారులకి పెన్షన్లు మంజూరు చేయాలని, అలాగే ఇంటి స్థలాలతో సహా ఇంటి నిర్మాణం చేపట్టి ప్రభుత్వం ఆదుకోవాలని హఫీజుద్దీన్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల ఫోటోగ్రఫీ అసోషియేషన్ అధ్యక్షులు బొల్లికొండ శ్రీకాంత్, అసోసియేషన్ నాయకులు మహమ్మద్ శంషుద్దీన్, నరసింహారావు, మహమ్మద్ నజీర్, అద్దంకి అప్పారావు, బాలాజీ, నాగేశ్వరరావు, శివ, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీశ్ రావు హౌస్ అరెస్ట్



- **భారీగా పోలీసు బలగాల మోహరింపు**

**టి మీడియా , ఆగస్టు 19 , హైదరాబాద్ బ్యూరో :** మాజీ మంత్రి హరీశ్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. కోకాపేట్‌లోని హరీశ్ రావు నివాసం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్ సందర్శనకు హరీశ్ రావు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను చేరువ చేయాలని కేసీఆర్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా నగరం నలువైపులా 'టిమ్స్' పేరుతో సూపర్‌స్పెషాలిటీ దవాఖానల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలోనే 2022 ఏప్రిల్ 26న ఒకేరోజు సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో మూడు సూపర్‌స్పెషాలిటీ దవాఖానల నిర్మాణ పనులకు కేసీఆర్ శంకుస్థాపన చేశారు.
యుద్ధప్రాతిపదికన పనులను పరుగులు పెట్టించారు. అసెంబ్లీ ఎన్నికల సమయానికి అంటే ఏడాది కాలంలోనే అన్ని దవాఖానల నిర్మాణ పనులు 60 శాతానికిపైగా పూర్తయ్యాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులను నిలిపివేసింది. అడ్డగోలు ఆరోపణలు చేస్తూ కాలం గడిపింది. అయితే బీఆర్ఎస్‌తోపాటు ప్రజల నుంచి వచ్చిన ఒత్తిడితో తిరిగి పనులను పట్టాలెక్కించింది. గత సంవత్సరమే మూడు సూపర్ స్పెషాలిటీ దవాఖానలు అందుబాటులోకి రావాల్సి ఉండగా, ప్రస్తుతం సనత్‌నగర్ టిమ్స్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి మౌలిక సదుపాయాలు కల్పించకుండానే హడావుడిగా ప్రారంభోత్సం చేశారు. ఈ నేపథ్యంలో హరీశ్ రావు హాస్పిటల్ సందర్శనకు వెళ్తుండటంతో పోలీసులు అడ్డుకున్నారు.

# పిస్తా హౌస్‌కు అధికారులు ఫిదా







- **నివాసంలో నిర్వహణ**
- **రూ.4,607ల ఆస్తి పన్ను**
- **రూ.3,920కి తగ్గింపు**
- **వెజ్, నాన్‌వెజ్‌కు ఒకే వంటగది**

**టీ మీడియా, ఆగస్టు 19, ఖమ్మం బ్యూరో:** హైదరాబాద్ కేంద్రంగా 1997లో ఏర్పడి బిర్యానీకి పేరుగాంచిన సంస్థకు చెందిన ఖమ్మం శాఖలో అక్రమాలకు సహకరిస్తూ అధికారులు ఫిదా అవుతున్నారనే ఆరోపణలకు సంబంధించిన అనేక విషయాలు టీ మీడియా పరిశీలనలో వెల్లడయ్యాయి.
ఖమ్మం బైపాస్, కొత్త బస్టాండ్ సమీపంలో మున్సిపల్ రికార్డుల ప్రకారం నివాసంగా ఉన్న ఇంటి నంబర్ 11-10-268 /4లో పిస్తా హౌస్ నిర్వహిస్తున్నారు. 202 6 లో ఆస్తి పన్ను రివిజన్ చేసిన మున్సిపల్ శాఖ రూ.4,607 నుంచి రూ.3,920కి తగ్గించింది. అంటే రూ.681 మేర పన్ను తగ్గించారు.
వెజ్, నాన్‌వెజ్ వంటకాలకు ఒకే వంటగది ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ ఏడాది మార్చిలో ఒక ఎన్ఆర్ఐ కుటుంబం వెజ్ బిర్యానీ పార్సిల్ తీసుకోగా, అందులో చికెన్ ముక్కలు ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. జూలైలో ఒక కస్టమర్ ఫిర్యాదు మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్ తనిఖీలు నిర్వహించినప్పటికీ, చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. తాజాగా ఆదివారం మాడిపోయిన చికెన్ ఇచ్చారనే ఫిర్యాదు కూడా వచ్చినట్లు సమాచారం.
ఇవన్నీ ఇలా ఉంటే, ఎంవీఆర్వీ ఫుడ్ చైన్ పేరుతో ఖమ్మం నుంచి జీఎస్టీ లైసెన్స్ తీసుకున్నట్లు తెలుస్తోంది. కస్టమర్ల వద్ద జీఎస్టీ వసూలు చేస్తున్నప్పటికీ, ఆ మొత్తానికి సంబంధించిన చెల్లింపులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**రోజుకు లక్షల్లో వ్యాపారం**

హైదరాబాద్ కేంద్రంగా బ్రాండెడ్‌గా ఉన్న పిస్తా హౌస్‌తో ఒప్పందం చేసుకుని స్థానికుడైన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఖమ్మం బురాన్‌పురంలో ఇంటి నంబర్ 11-10-268/4కు ఇరువైపులా ఉన్న వాణిజ్య సముదాయాలకు లక్షల్లో ఆస్తి పన్ను చెల్లిస్తున్నట్లు సమాచారం. బండి మురళీమోహన్ పేరుతో ఉన్న పిస్తా హౌస్ భవనానికి ఆస్తి పన్ను రివిజన్ చేసి, గతంలో ఉన్న పన్నును తగ్గించడం వెనుక మున్సిపల్ రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ శాఖల్లోని ముఖ్య అధికారుల పాత్ర ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఫుడ్ సేఫ్టీ అధికారుల సహకారం?**

పిస్తా హౌస్‌కు ఫుడ్ సేఫ్టీ కార్యాలయం నుంచి ఉన్న అనుమతులకు విరుద్ధంగా, నిబంధనలు అతిక్రమించి నిర్వహిస్తున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదు వచ్చినప్పుడు తనిఖీలు చేశామని అనిపించుకోవడం తప్ప, కఠిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు



వస్తున్నాయి.
కేవలం బిర్యానీ పార్సిల్‌కు మాత్రమే అనుమతి ఉండగా, అక్కడ సిట్టింగ్‌కు అనుమతి లేదని సమాచారం. బిర్యానీతో పాటు అనేక రకాల ఇతర ఉత్పత్తులు కూడా అక్కడ విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. టీ స్టాల్ తరహా ఏర్పాట్లు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ అంశాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలన చేయకపోవడం వెనుక ఎవరి పాత్ర ఉందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**జీఎస్టీ గోల్‌మాల్?**

ఖమ్మం డిపార్ట్‌మెంట్ కోడ్ GSTIN 36ABZFM2039D1Z1తో ఉన్న జీఎస్టీ బిల్లును కస్టమర్లకు ఇస్తున్నట్లు సమాచారం. జీఎస్టీ కూడా వసూలు చేస్తున్నారు. ఫుడ్ చైన్ పేరుతో ఉన్న ఈ లైసెన్స్ నంబర్‌తో పిస్తా హౌస్ పేరుతో జీఎస్టీ బిల్లులు ఇవ్వడం వెనుక అసలు వ్యవహారం ఏమిటనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
కస్టమర్ల నుంచి వసూలు చేస్తున్న జీఎస్టీ మొత్తం ఎవరి ఖాతాలోకి వెళ్తోంది? సంబంధిత శాఖలు దీనిపై దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**భారీగా నిర్వహణ లోపాలు**

బయట పిస్తా హౌస్‌గా బోర్డు ఉండటం, అనుమతులు ఫుడ్ డెలివరీకి మాత్రమే ఉండటం, వెజ్, నాన్‌వెజ్‌కు వేర్వేరు వంటశాలలు లేకపోవడం, ఫైర్ సేఫ్టీ నిబంధనల అమలుపై అనుమానాలు, జీఎస్టీ లైసెన్స్‌లో తేడాలు, ఇంటి పన్నులో తేడాలు, అక్కడ జరుగుతున్న విరుద్ధమైన వ్యాపార వ్యవహారాలు వంటి అనేక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ వ్యవహారంపై పిస్తా హౌస్ నిర్వాహకుల స్పందనతో పాటు మున్సిపల్, ఫుడ్ సేఫ్టీ, జీఎస్టీ శాఖల అధికారుల వివరణ కూడా అవసరం. సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ జరిపితే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.
"పిస్తా హౌస్" నిర్వాహకులపై అధికారులు ఎందుకు ఉదారంగా వ్యవహరిస్తున్నారు? అనే ప్రశ్నలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి.

(మరికొన్ని వివరాలు మరో కథనంలో)

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- **మంత్రి పొంగులేటి**

**టీ మీడియా, ఆగస్టు 19 ,కూసుమంచి:** దివ్యాంగుల సంక్షేమానికి, ఆర్థిక, సామాజిక వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కట్టుబడి అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అర్హులైన దివ్యాంగులకు పూర్తి ( వంద శాతం ) సబ్సిడీతో త్రీ వీలర్ ( ట్రై మోటార్ ) సైకిళ్ళను బుధవారం కూసుమంచి క్యాంపు కార్యాలయం లో ఆయన పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత గల ప్రతి దివ్యాంగునికి ప్రభుత్వ పథకాలు, పెన్షన్లు ఇతర సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా, తమ స్వశక్తితో జీవించేందుకు అవసరమైన సహాయ ఉపకరణాలను ప్రభుత్వం అందిస్తోందని, రవాణా సౌకర్యం సులభతరం కావడానికి ఈ ట్రై మోటార్ సైకిళ్లు ఎంతో తోడ్పడతాయని అన్నారు. దివ్యాంగత్వాన్ని వైకల్యంగా భావించకుండా, బలమైన ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సరైన పట్టుదల ఉంటే



జీవితంలో సాధించలేనిది ఏదీ లేదని, దివ్యాంగులు సమాజంలో స్వయం సమృద్ధి సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కూసుమంచి తహసీల్దార్ సైదులు, కూసుమంచి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాటిపాముల జశ్వంత్ కుమార్, ఎం పీ ఓ హనుమంతరావు, కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, జిల్లా పార్టీ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, మండల నాయకులు మాదాసు ఉపేందర్ రావ్, భారీ వీరభద్రం, కొండ మహిపాల్, మల్లెల ఉపేందర్, అనంతరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు హళావతు వీరయ్య, బానోతు నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, దివ్యాంగ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్ జి పి ఆర్ ఎస్ స్టేట్ చైర్మన్ ఎన్నిక

**టీ మీడియా, ఆగస్టు 19 పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు ఉమ్మడి మండలశీలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ స్టేట్ చైర్మన్ గా మాజీ డిసిసి జడ్పిటిసి సభ్యులు బడుగు బలహీన వర్గాల నాయకులు ఎం రాజేంద్రప్రసాద్ ని నియమించడం పట్ల పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది పార్టీకి నిబద్ధతతో సేవలు చేసిన నాయకుడికి మంచి గుర్తింపు కలిగిందని ఏఐసిసి టీపీసీసీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా పార్టీకి కష్టపడి పని చేసిన నాయకులకు వివిధ నామిటెట్ కమిటీలలో అవకాశం కల్పించాలని



కోరారు వారం క్రితం సర్పంచ్ ల సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ కురుమూర్తి సాగర్ ను శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి మన్యం రాంపురం సహదేవుడు తోమాలపల్లి కృపాకర్ రెడ్డి ఆనంద్ సాగర్ పాతపల్లి చంద్రశేఖర్ ఎల్ల స్వామి నాయుడు పి అనిల్ నవీన్ గౌడ్ తిరుపతయ్య బోట్టు శ్రీను సహదేవుడు శ్రీ కాంత్ దీసేందర్ తదితరులు పాల్గొన్నారు.